# యోనా 4వ అధ్యాయము

1 యోనా దీనిచూచి బహు చింతాక్రాంతుడై కోపగించు కొని2- యెహోవా, నేను నా దేశమందుండగా
ఇట్లు జరుగునని నేననుకొంటిని గదా? అందువలననే నీవు కటాక్షమును జాలియును బహు శాంతమును అత్యంత
కృపయుగల దేవుడవై యుండి, పశ్చాత్తాప పడి కీడుచేయక మానుదువని నేను తెలిసికొని దానికి ముందుగానే
తర్షీషునకు పారిపోతిని. 3 నేనిక బ్రదుకుటకంటె చచ్చుట మేలు; యెహోవా, నన్నిక బ్రదుకనియ్యక చంపుమని
యెహోవాకు మనవి చేసెను. 4 అందుకు యెహోవా – నీవు కోపించుట న్యాయమా? అని యడిగెను.

5 అప్పుడు యోనా ఆ పట్టణములోనుండి పోయి దాని తూర్పుతట్టున బసచేసి అచ్చట పందిలి యొకటివేసికొని
– పట్టణమునకు ఏమి సంభవించునో చూచెదనని ఆ నీడను కూర్చుని యుండగా 6 దేవుడైన యెహోవా సొరచెట్టొకటి
ఏర్పరచి అతనికి కలిగిన శ్రమ పోగొట్టుటకై అది పెరిగి యోనా తలకు పైగా నీడ యిచ్చునట్లు చేసెను; ఆ
సొరచెట్టును చూచి యోనా బహు సంతోషించెను. 7 మరుసటి ఉదయమందు దేవుడు ఒక పురుగును ఏర్పరచగా
అది ఆ చెట్టును తొలిచినందున చెట్టు వాడిపోయెను. 8 మరియు ఎండ కాయగా దేవుడు వేడిమిగల తూర్పుగాలిని
రప్పించెను. యోనా తలకు ఎండ దెబ్బ తగలగా అతడు సొమ్మసిల్లి- బ్రదుకుటకంటె చచ్చుట నాకు మేలనుకొనెను. 9
అప్పుడు దేవుడు- ఈ సొరచెట్టును గురించి నీవు కోపించుట న్యాయమా? అని యోనాను అడుగగా యోనా-
ప్రాణము పోవునంతగా కోపించుట న్యాయమే అనెను. 10 అందుకు యెహోవా–నీవు కష్టపడకుండను పెంచకుండను
ఒక రాత్రిలోనే పుట్టి పెరిగి ఒక రాత్రిలోనే వాడిపోయిన యీ సొరచెట్టు విషయములో నీవు విచారపడుచున్నావే; 11
అయితే నూట ఇరువది వేలకంటె ఎక్కువై, కుడి యెడమలు ఎరుగని జనమును బహు పశువులును గల నీనెవె
మహాపురము విషయములో నేను విచారపడవద్దా? అని యోనాతో సెలవిచ్చెను.

# Jonah 4

1 But it displeased Jonah exceedingly, and he was very angry. 2 And he prayed unto the LORD, and said,
I pray thee, O LORD, was not this my saying, when I was yet in my country? Therefore I fled before
unto Tarshish: for I knew that thou art a gracious God, and merciful, slow to anger, and of great kindness,
and repentest thee of the evil. 3 Therefore now, O LORD, take, I beseech thee, my life from me; for it is
better for me to die than to live. 4 Then said the LORD, Doest thou well to be angry? 5 So Jonah went
out of the city, and sat on the east side of the city, and there made him a booth, and sat under it in the
shadow, till he might see what would become of the city. 6 And the LORD God prepared a gourd, and
made it to come up over Jonah, that it might be a shadow over his head, to deliver him from his grief. So
Jonah was exceeding glad of the gourd. 7 But God prepared a worm when the morning rose the next
day, and it smote the gourd that it withered. 8 And it came to pass, when the sun did arise, that God
prepared a vehement east wind; and the sun beat upon the head of Jonah, that he fainted, and wished in
himself to die, and said, It is better for me to die than to live. 9 And God said to Jonah, Doest thou well
to be angry for the gourd? And he said, I do well to be angry, even unto death. 10 Then said the LORD,
Thou hast had pity on the gourd, for the which thou hast not laboured, neither madest it grow; which
came up in a night, and perished in a night: 11 And should not I spare Nineveh, that great city, wherein
are more than sixscore thousand persons that cannot discern between their right hand and their left hand;
and also much cattle?